RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 201
సోమవారం, జులై 06, 2026, పేజీలు - 4 వెల : 2/-

**మంచిమాట**
నోరు విప్పేవరకూ మాటపైన పెత్తనం మనదే. నోరు జారితే ఆ మాటే మనపైన పెత్తనం చేస్తుంది.

### మెట్రో ఫేజ్-2పై కేంద్రమంత్రులకు
# సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, జులై 5 :** కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, మనోహర్ లాల్ ఖట్టర్‌లకు తెల ంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 గురి ంచి వివరి ంచారు. మెట్రో ఫేజ్-2కు కేంద్రం ఆ మోదం వేగవ ంతం చేయాలని అభ్యర్థించారు. మెట్రో ఫేజ్-1 స్వాధీనం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ క్యాపిటల్స్‌కు వెంటనే బాధ్యతలు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. జాప్యంతో మెట్రో ఫేజ్-2 వ్యయం పెరిగే ప్రమాదం అవకాశం ఉందని వెల్లడించారు. కేంద్రం జోక్యంతో ప్రక్రియ వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు





సీఎం రేవం త్‌రెడ్డి.కేంద్రప్రభుత్వం తక్షణ ఆమోదం ఇవ్వాలి..అలాగే, కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రప్రభుత్వం తక్షణ ఆమోదం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్ మెట్రో ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై కేంద్రంతో రాష్ట్రం చర్చలు జరిపిందని చెప్పారు. మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణకు ఎస్‌బీఐ క్యాపిటల్స్‌ను నియ మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు. ఫేజ్-1 రు ణాల రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాపిటల్స్
పరిశీలించనుందని వివరించారు.

### ఎన్ని అడ్డంకులు సృష్టించినా కన్నెపల్లి చేరుకుంటాం..
## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం



**వరంగల్, జులై 5 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తుంటే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీరు ఎత్తిపోసే అవకాశం ఉన్నా... ఉద్దేశపూర్వకంగా నీటిని ఎత్తిపోయడం లేదని ధ్వజమెత్తారు. ఎగువన డ్యాములన్నీ ఖాళీగా ఉన్నా నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని నిలదీశారు. ఇదంతా రైతులకు చూపెట్టేందుకే కన్నెపల్లి పంపుహౌస్ వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కన్నెపల్లి చేరుకుంటామని స్పష్టం చేశారు.లక్ష క్యూసెక్కుల నీళ్లను రైతన్నలకు చూపిస్తాం..నీళ్లను ప్రజలకు చూపించడానికే కన్నెపల్లికి పోతుంటే జనగామలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత భయమెందుకని ప్రశ్నించారు. నీళ్లు ఇస్తే అన్నదాతల కోసం యూరియా, వడ్లు కొనాలి బోనస్ ఇవ్వాలని అన్నారు.

### టీఆర్ఎస్ పేరు ఇవ్వలేం
## ప్రత్యామ్నాయంగా..!!



**హైదరాబాద్:**కల్వకుంట్ల కవితకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)గా ఆమోదించలేమని తేల్చి చెప్పి ంది. పెద్ద సంఖ్యలో అభ్యంతరాలు రావటంతో మరో పేరు ప్రతిపాదించాలని సూచి ంచింది. అయితే, కవిత మాత్రం పేరు విష యంలో వెనుకడుగు వేసే అవకాశం లేదని తే ల్చి చెబుతున్నారు. దీని వెనుక బీఆర్ఎస్ ఉ ందని కవిత మద్దతు దారులు ఆరోపిస్తున్నారు. న్యాయపోరాటానికి సిద్ధం అవుతున్నారు .కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం ఊహించని షాక్ ఇచ్చింది. కొద్ది నెలల క్రితం కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసారు. తెలంగాణ రక్షణ సేనగా పార్టీ పేరు ప్రకటించారు. అయితే, ఈ పేరు పైన పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఎన్నికల సంఘానికి వచ్చిన ఫిర్యాదుల పైన ఈసీ పరిశీలన చేసింది. ప్రత్యామ్నాయంగా సూచించింది.

## వర్షాకాలపు సమస్యలపై చర్యలేవి రేవంత్
## : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వర్షాకాలం ప్రారం భమె నప్పటి నుంచి నగరంలో సవాళ్లు వెక్కిరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. చిన్న వర్షం పడినా ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి ప్ర జలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి ఆరో పించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు ఎక్కడా జర గడం లేదని, చిన్నపాటి వర్షానికే నగరంలోని రోడ్లు చెరువులుగా మారుతున్నాయని చెప్పారు. నాంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇవాళ (ఆదివారం) పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ పార్కుల్లో ఓపెన్



జిమ్‌లను ప్రారంభించారు.'ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా జిమ్‌లను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, సం తోషంగా ఉండాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సం దర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ హైదరాబాద్‌ను లండన్, సింగపూర్ చేస్తామని గొప్పలు చెప్పాయన్నారు. గత మూడు సంవత్సరాల్లో రేవంత్ ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి ఆచరణాత్మక చర్యలు చేప ట్టలేదని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా వర్షాలు తగ్గుతున్నాయనే చర్చ జరుగుతున్న వేళ అవసరమన్నారు.

### ఒవైసీ బ్రదర్స్‌కు భయమంటే ఏంటో చూపిస్తాం..
## బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్:**ఒవైసీ సోదరులపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ఫాతిమా విద్యా సం స్థలు చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో నిర్మించారన్న ఆరోపణలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు సైలె ంట్‌గా ఉంటోందని ప్రశ్ని ంచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతుతోనే ఓవైసీ ధైర్యంగా ఉన్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని.. ఫాతిమా విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చా రు.హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ.. ఆయన సోదరులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. తెలం గాణలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుతోనే ఒవైసీ ధైర్యంగా వ్యవహరిస్తున్నారని.. మండిపడ్డారు. చివరికి న్యాయవ్యవస్థను కూడా ప్రశ్నించే స్థాయికి వెళ్లారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఫాతిమా కాలేజీ.. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని తేలినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలు ఎదు ర్కొంటూ.. హైకోర్టును ప్రశ్నించడం సరికాదని బండి సంజయ్ పేర్కొన్నారు.హైకోర్టు పలుమార్లు అవకాశం ఇచ్చినా.. ఫాతిమా విద్యాసంస్థలకు గుర్తుచేశారు.

### కన్నెపల్లి పంపు దగ్గరకెళ్లి కేటీఆర్ నాటకమాడుతున్నారు..
# మంత్రి ఉత్తమ్ సెటైర్లు



**హైదరాబాద్, జులై 5 :** పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నా శనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ము ట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. ఈ రోజు(ఆదివారం) కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ సచి వాలయంలో మీడియాతో మాట్లాడారు. అధిక శాతం లోన్లు తీసు కొచ్చి బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు.ఇరిగేషన్ శా ఖను చక్కదిద్దాం..రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేసి నామ మాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. తాము అధికారంలో వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వివరించారు. ఉల్టా చోర్ కొత్వాల్‌కు దండే అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేకపోతున్నామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉంది..నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేకపోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

# వారికి జగన్ అండ్ కో ఫండింగ్
## చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..!!

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయిస్తున్నా రని మండిపడ్డారు. ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని జగన్ ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహించారు. హంద్రీ - నీవా కాలువ ద్వారా కుప్పం వరకూ నీరు తీసుకువచ్చామని తెలిపారు. త్వరలో గాలేరు నగరిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కుప్పంలో తమ భవిష్యత్ ప్రణాళికలను వివరి ంచారు.ఏపీ వ్యాప్తంగా విస్తృతంగా అభివృద్ధి, సంక్షేమ కార్య ంక్రమాలు జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యాని ంచారు. కుప్పం నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ రానన్ని పారిశ్రామిక ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ నేతలు ఫండింగ్ చేసి మరీ తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైనా విమర్శలు చేసేందుకు కొన్ని సామాజిక



మాధ్యమాలకు జగన్ అండ్ కో ఫండింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. హింస, అసభ్యతలనే గొడ్డలి పార్టీ నమ్ముకుందని ఎద్దేవా చేశారు. ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని జగన్ ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. హంద్రీ - నీవా కాలువ ద్వారా కుప్పం వరకూ నీరు తీసుకువచ్చామని తెలిపారు. త్వరలో గాలేరు నగరిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ రానన్ని పారిశ్రామిక ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు.కుప్పం కోసం ప్రత్యేక ప్రణాళికలుకుప్పం నియోజకవర్గానికి రోడ్లు, కమ్యూనికేషన్ సహా అన్ని రంగాల్లోనూ కనెక్టివిటీ పెంచుతున్ నామని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చెందిన కుప్పాన్ని ప్రజలు చూడబోతున్నారని వివరించారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాన్ని ఇలాగే తీర్చిదిద్దుతామని అన్నారు. అభి వృద్ధి వికేంద్రీకరణ విధానంలో అన్ని ప్రాంతాలూ ప్రగతి సాధించేందుకు వీలుగా ప్రణాళికలు చేశామని వెల్లడించారు. ఏపీలో క్వాంటం, సెమీ కండక్టర్ల విభాగాల్లో పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్ తున్నామని వివరించారు.

## "ఒక్క దెబ్బతో అందర్నీ లేపేయొచ్చు"..
### ఖమేనీ అంత్యక్రియలపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**అమెరికా :** ఇరాన్ మధ్య మాటల యుద్ధం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం శాంతి ఒప్పంద చర్చల కారణంగా ఇరు దేశాలు సీజ్ ఫైర్‌ను పాటిస్తుండగా.. ట్రంప్ మాత్రం తన మాటలతోటే తూటాలు పేల్చుతున్నారు. ఇరాన్ మాజీ సుప్రీం నేత ఖమేనీ అంత్యక్రియలు జరుగుతున్న సమయంలో ట్రంప్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తాము తలుచుకుంటే ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనే టాప్ లీడర్స్ అందర్నీ ఒకేసారి అంతం చేయొచ్చని, కానీ అలా చేయమంటూ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలతో ఆ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. అమెరికా - ఇరాన్ యుద్ధం మొదలైన సమయంలోనే ఖమేనీని అమెరికా బలగాలు హతమార్చాయి. అయితే, ఈ అంత్యక్రియలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ అగ్రనేతలంతా ఒకే చోట చేరారని, తలచుకుంటే ఒక్క దాడితో వారందరినీ హతమార్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం దౌత్య చర్చలు కొనసాగుతున్నందున అలాంటి చర్య తీసుకోవడం లేదని చెప్పడం చర్చనీయాంశమైంది. అమెరికా మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ "అందరూ ఒకే చోట ఉన్నారు. ఒక్క దాడి చేస్తే అందర్నీ అంతం చేయొచ్చు. కానీ అలా చేయం.

# పోతంశెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం







**కొల్చారం (మెదక్ టుడే న్యూస్):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో డాక్టర్ పెంటా గౌడ్, సూఫీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘనంగా విజయవంతమైంది.గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 200 మందికి ఉచితంగా ఓపి మరియు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఉచిత మందుల పంపిణీ పరీక్షలు చేయించుకున్న రోగులకు వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామంలో ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గాను గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్.. డాక్టర్ పెంటా గౌడ్‌కు, సూఫీ హాస్పిటల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, వార్డు మెంబర్లు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు ఆపద్బాంధవుడిగా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్: 50 వేల ఆర్థిక సాయం అందజేత





**అమీన్‌పూర్, జూలై 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మానవత్వంతో అండగా నిలిచారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట, దుర్గా నగర్ కాలనీలో నివసిస్తున్న చిరుద్యోగి రాంబాబు కుటుంబం అనుకోని అగ్ని ప్రమాదంతో నిలువునా సర్వస్వం కోల్పోయింది. సమాచారం అందుకున్న నందారం నరసింహ గౌడ్ వెంటనే స్పందించి బాధితుల నివాసానికి చేరుకున్నారు. ప్రమాదంలో జరిగిన నష్టాన్ని పరిశీలించి, రాంబాబు కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి ధైర్యం చెబుతూ, తక్షణ సాయంగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాధితుల పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే జి. మహిపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నరసింహ గౌడ్ చూపిన చొరవను స్థానికులు, కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జగదీష్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# బీరంగూడ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల సమన్వయం

**- మారుతీ నగర్, మధురానగర్ కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**





**అమీన్‌పూర్, జూలై 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధికి నిదర్శనంగా తీర్చిదిద్దే దిశగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వేగంగా అడుగులు వేస్తున్నారు. ఆదివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతీ నగర్, మధురానగర్ కాలనీలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ కలిసి పర్యటించారు.కాలనీల్లోని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే మరియు నందారం నరసింహ గౌడ్ స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరగా, ఎమ్మెల్యే జిఎంఆర్ మరియు నరసింహ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ఈఈ సురేష్‌కు కీలక ఆదేశాలు జారీ చేస్తూ, కాలనీల్లోని డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులందరూ కలిసి పనిచేస్తున్నామని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ బాధ్యత అని ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ చొరవను కాలనీవాసులు అభినందించారు. బీరంగూడ శివాలయం కమాన్ వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డీఈ వెంకట రమణను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాటా సునీత,జగదీష్, రమేష్ గౌడ్, దాస్, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు మల్లేష్, జనార్దన్ రెడ్డి, గోపి,లక్ష్మీకాంత్ రెడ్డి, మయూరి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీరంగూడలో వైభవంగా శ్రీ పోచమ్మ అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్ఠ.

**- అన్నదానంతో సేవాగుణాన్ని చాటుకున్న లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు!**






**అమీన్ పూర్, జూలై 05:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ పరిధిలోని లక్ష్మీసాయి మిడోస్ కాలనీలో వెలసిన శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి , వారి సతీమణి లావణ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సేవలో ముందుండి:ఈ పవిత్ర కార్యక్రమంలో శశిధర్ రెడ్డి దంపతులు అన్నదాతలుగా వ్యవహరించి, విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద సేవను అందించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ, "అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవంలో భాగస్వాములు కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. భక్తులందరికీ అన్నప్రసాదం అందించే అవకాశం దక్కడం మాకు ఎంతో తృప్తినిచ్చింది. అమ్మవారి దీవెనలు కాలనీవాసులపై, రాష్ట్ర ప్రజలపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.
పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన దంపతులను మరియు నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు రమేష్, మహేష్, మున్న తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.నిర్వాహకుల కృతజ్ఞతలు:ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను మరియు కాలనీ అధ్యక్షులు మల్లేష్ ని భక్తులు అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, ముఖ్య అతిథులకు కాలనీ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులందరూ అమ్మవారి దర్శనం చేసుకుని, ప్రసాద స్వీకరణలో పాల్గొని పునీతులయ్యారు.

## కాలనీవాసుల చొరవ అభినందనీయం: దివ్యశ్రీ కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన శశిధర్ రెడ్డి



**అమీన్‌పూర్, జూలై 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని దివ్యశ్రీ కాలనీలో స్థానికులు తమ సొంత నిధులతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతు పనులకు అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యంఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు. "ప్రతి కాలనీలో నివాసితులు ఇలాగే ఐక్యంగా ఉండి, తమ నిధులను మౌలిక వసతుల కల్పనకు వినియోగించుకోవడం వల్ల భావితరాలకు మంచి జీవన ప్రమాణాలు అందుతాయి. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడు పనులు నాణ్యంగా జరగడమే కాకుండా, ఆ కాలనీలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుఖేష్, కాలనీ పాలకవర్గ సభ్యులు, లక్ష్మీకాంత్, చుక్కారెడ్డి, రామచంద్రా రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీధర్, మస్తాన్, రాము, సురేష్ నాయక్ తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక అభివృద్ధిలో భాగస్వాములైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**- బీరంగూడలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం**
**డశ్రీవిద్యా గణపతి దేవాలయ చతుర్థ వార్షికోత్సవం**





**అమీన్‌పూర్, జూలై 05:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పలు దేవాలయాల వార్షికోత్సవాలు మరియు ప్రతిష్ఠా మహోత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సందడి చేశారు.ఐ.టి.డబ్ల్యు సిగ్నోడ్ కాలనీలో వైభవంగా వార్షికోత్సవం:ముందుగా ఐ.టి.డబ్ల్యు సిగ్నోడ్ కాలనీలోని శ్రీవిద్యా గణపతి పంచాయతన దేవాలయ చతుర్థ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.లక్ష్మీ సాయి మెడోస్‌లో ధ్వజస్తంభ ప్రతిష్ఠ:అనంతరం బీరంగూడ లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలోని శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి, నిర్మాణాలకు తమ ప్రభుత్వం మరియు తన వ్యక్తిగత తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని పునరుద్ఘాటించారు. మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, లింగం గౌడ్, స్థానిక ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి,మరియు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేసిన నిర్వాహకులను, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

## డిగ్రీ కళాశాలల్లో తరగతులు చెప్పేదెవరు?

**హైదరాబాద్, జూలై 5 :** ఆదిలాబాద్ జిల్లాలో 4 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి.. పైతరగతులకు వచ్చిన ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులతోపాటు ఇటీవలే ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు కలిపి 3 వేల మంది ఉన్నారు. జూన్ 8వ తేదీనే సెకండియర్, ఫైనలియర్ తరగతులు ప్రారంభమవగా.. ఈ నెల 6 నుంచి ఫస్టియర్ తరగతులు మొదలవుతున్నాయి. కానీ విద్యార్థులకు బోధించేందుకు అధ్యాపకులు లేరు. ఈ నాలుగు కాలేజీల్లో గత ఏడాది ఉన్న అధ్యాపకులు 96 మందికాగా, అందులో ప్రభుత్వ, కాంట్రాక్టు లెక్చరర్లు 34 మందే. మిగతా 62 మంది అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్లు). వారిని ఈసారి తిరిగి నియమించలేదు. దీంతో కేవలం 32 మంది అధ్యాపకులతోనే నాలుగు కాలేజీలు కొనసాగుతున్నాయి. ఇది ఒక్క జిల్లాలోని పరిస్థితి కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి వెళ్లినా కనిపిస్తున్న దుస్థితి. కొత్తగూడెం జిల్లాలో 5 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా.. 51 ఖాళీలున్నాయి. మల్కాజ్‌గిరిలోని 4 కాలేజీల్లో 51, ఖమ్మంలోని 5 కాలేజీల్లో 50, వికారాబాద్ జిల్లాలో 4 కాలేజీల్లో 41, మెదక్‌లో 4 కాలేజీల్లో 40, హన్మకొండలోని 3 కాలేజీల్లో 30, ఆసిఫాబాద్‌లోని 2 కాలేజీల్లో 26 ఖాళీలు.. అని పేర్కొన్నా.. 7 నెలల పాటే తరగతులుంటాయి. ఆమేరకే వేతనాలిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో గత ఏడాది నియమించిన గెస్ట్ లెక్చరర్లనే ఈసారీ ఒకాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి వెళ్లినా కనిపిస్తున్న దుస్థితి. కొత్తగూడెం జిల్లాలో ొనసాగించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు కొర్ర ఈశ్వర్‌లాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## దేవునిగూడెంలో జోరుగా సర్ సర్వే.. ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల నమోదు



**ఖానాపూర్ నియోజకవర్గం జూలై 05,** దస్తురాబాద్: మండలం దేవునిగూడెం గ్రామపంచాయతీలో సర్ సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే ఎన్యూమరేషన్ ఫారాల నమోదు చేపట్టారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా, గ్రామ స్థాయి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 142వ బూత్‌కు చెందిన దీూా జె. రాజిత ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల వివరాలను సేకరిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు చేశారు. దీూా ఎండపెల్లి వెంకటేష్, జంగిలి మహేష్, అంగన్‌వాడీ ఆయా సత్య తదితరులు పాల్గొని సర్వే ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు కూడా తమ కుటుంబాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తూ సర్వేకు సహకరించారు. సర్ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రభుత్వ దృష్టికి చేరి, భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలు మరింత పారదర్శకంగా, సులభంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై జి. శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

**ఖానాపూర్ నియోజకవర్గం జూలై 05,**



జన్నారం: పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై-295 జి. శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్‌కు ఆదివారం బదిలీ కావడంతో, స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహోద్యోగులు ఆయనకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
జన్నారం పోలీస్ స్టేషన్‌లో సేవలందించిన కాలంలో శ్రీనివాస్ నిజాయితీ, క్రమశిక్షణ, విధి నిర్వహణలో అంకితభావంతో ప్రత్యేక గుర్తింపు పొందారని సహచరులు కొనియాడారు. ప్రజల పట్ల ఆయన చూపిన స్నేహపూర్వక వైఖరి, బాధ్యతాయుత సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్‌లో కొత్త బాధ్యతల్లో కూడా ఆయన విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు పలికారు.

## ఆపరేషన్ ముస్కాన్‌లో బాల కార్మికుడి రక్షణ.. హర్యానా జిలేబి సెంటర్ యజమానిపై కేసు




**ఖానాపూర్ నియోజకవర్గంజూలై 05,** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో బాల కార్మిక వ్యవస్థపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జన్నారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ నూనె శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కవ్వాల్ పాయింట్ సమీపంలోని హర్యానా జిలేబి సెంటర్‌లో ఒక బాలుడు పనిచేస్తున్నట్టు గుర్తించారు. పోలీసులు బాలుడి వివరాలు సేకరించగా, అతను రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్ జిల్లా ఓల్వీ గ్రామానికి చెందిన లేఖరాజు, తండ్రి కోలారాం, వయస్సు 11 సంవత్సరాలు అని తేలింది. సుమారు 20 రోజులుగా హర్యానా జిలేబి సెంటర్‌లో పని చేస్తున్నట్టు బాలుడు తెలిపినట్లు సమాచారం. దీంతో బాలుడిని వెంటనే రెస్క్యూ చేసి మంచిర్యాల ఆనంద నిలయానికి తరలించారు. బాలుడిని పనిలో పెట్టుకున్న హర్యానా జిలేబి సెంటర్ యజమాని బీమ్‌రావు (తండ్రి బేబీ రామ్), జన్నారం నివాసిపై ఫిర్యాదు నమోదు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో తొలిసారిగా తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ.




**భిక్కనూర్, జూలై 5**
కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని మల్లుపల్లి గ్రామంలో తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం తొలి జెండాను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్ జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘ అభివృద్ధికి అధిక నిధులు సాధించే లక్ష్యంతో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, శాదుల్లా, లీగల్ సెల్ అడ్వైజర్ యామిన్ భాష, ప్రచార కార్యదర్శి సయ్యద్ ముఖిమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూరు మొహమ్మద్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మోతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గౌస్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ యాదుల్, భిక్కనూర్ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్: గ్రామ పెద్దలతో కలిసి 'చైతన్య చిల్డ్రన్స్ క్లినిక్'ను ప్రారంభించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి






**అమీన్‌పూర్, జూలై 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని కేజీఆర్ కాలనీలో చిన్నారుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 'చైతన్య చిల్డ్రన్స్ క్లినిక్' ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు, కాలనీ ప్రముఖులతో కలిసి మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి క్లినిక్ రిబ్బన్ కట్ చేసి, వైద్యశాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన క్లినిక్ ప్రాంగణాన్ని పరిశీలించి, డాక్టర్ బి. చైతన్యను అభినందించారు. ప్రజలకు మేలు చేసే వైద్య సేవలు: ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, "అమీన్‌పూర్ ప్రాంతంలో మౌలిక వసతులతో పాటు ఇలాంటి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామం. డాక్టర్ చైతన్య వంటి నిపుణులు మన కాలనీలోనే అందుబాటులో ఉండటం వల్ల స్థానిక చిన్నారులకు అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం లభిస్తుంది. గ్రామ పెద్దల ఆశీస్సులతో, ప్రజలందరికీ ఈ క్లినిక్ ఎంతో మేలు చేయాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీని యర్ నాయకులు ఉపేందర్ రెడ్డి కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, అనిల్ రెడ్డి, డాక్టర్ చైతన్య, కాలనీ వాసులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# బొల్లారంలో శ్రీ పోచమ్మ -- నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

**జిన్నారం , జూలై 05:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్‌లో నిర్వహించిన శ్రీ పోచమ్మ -- నల్ల పోచమ్మ ఆలయ విగ్రహం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం సుఖశాంతులతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ



కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వెంకంపల్లి -- పాపన్నపేట బ్రిడ్జి మంజూరుపై ఎమ్మెల్యే రోహిత్‌కు పాలాభిషేకం.





**పాపన్నపేట,జూలై,5,(మెదక్ టుడే న్యూస్)**
వెంకంపల్లి నుండి పాపన్నపేట వరకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం లభించడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాపన్నపేట మండలంలోని ఆదివారం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా లో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న బ్రిడ్జి మంజూరు కావడం స్థానికులకు ప్రయోజకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ చేసిన కృషి ఫలితంగానే ఈ బ్రిడ్జి మంజూరైందని వారు కొనియాడారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వెంకంపల్లి గోపాల్ పేట-- పాపన్నపేట మధ్య రాకపోకలు మరింత సులభతరం అవడంతో పాటు, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, దోసని సంగమేశ్వర్, ముశెట్టి కిష్టయ్య,శ్రీకాంత్ అప్ప, సుంకరి శివయ్య, కలిమ్,ప్రసాద్, శ్రీశైలం, అంజి, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు,ఏసు, కుమ్మరి శంకరయ్య, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ

- రోజురోజుకు కొత్త తరహా మోసాలు
- ఏపీకే ఫైల్స్, క్యూఆర్ కోడ్‌లతో ఉచ్చు
- 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి
- మెదక్ జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్




**మెదక్,జూలై,5,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ సంస్థలు, లోన్ కంపెనీల ప్రతినిధులమంటూ ఫోన్ చేసి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దన్నారు. ఇటీవలి కాలంలో ఏపీకే ఫైల్స్ పంపించడం, క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయించడం, నకిలీ లోన్ యాప్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఓఎల్ఎక్స్ వంటి వేదికల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్ చేయడం, గిఫ్ట్ హ్యాంపర్లు, కేవైసీ అప్‌డేట్, రివార్డు పాయింట్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు కాజేసే ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు పంపిన లింకులు, ఫైల్స్ లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం కార్డు వివరాలు, సీవీవీ నంబర్, పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వస్తే వెంటనే వాటిని నిర్లక్ష్యం చేసి సంబంధిత అధికారిక సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఆర్థిక సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే, ముఖ్యంగా "గోల్డెన్ అవర్"లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తత, అవగాహన, సకాలంలో ఫిర్యాదు చేయడం కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# కన్నెపల్లి సందర్శనకు వెళ్తుంటే ప్రభుత్వానికి ఎందుకంత భయం?

**కన్నెపల్లి:** కన్నెపల్లి నుంచి లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి పోతుందన్న కేటీఆర్ కన్నెపల్లి వద్ద నీటి లభ్యతను ప్రజలకు చూపించేందుకే వెళ్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీరిచ్చే అవకాశముం దని అన్నారు. కన్నెపల్లి సందర్శనకు వెళ్తుంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని ప్రశ్నిం చారు. సాగునీరు ఇస్తే యూరియా ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వ భయమని, ధాన్యాన్ని మళ్లీ మద్దతు ధరకు కొనాల్సి వస్తుందని ప్రభుత్వ భయమని వెల్లడించారు.పోలీసులతో కేటీఆర్ వాగ్వాదం : కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శన కోసం ఉదయం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. వీరిని జనగామ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదని కేటీఆర్‌కు చెప్పడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు – బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. అన్ని కార్లను



అనుమతించాల్సిందేనని పోలీసులతో కేటీఆర్ వాగ్వాదం జరిపారు. చివరకు బీఆర్ఎస్ నేతల బృందం కన్నెపల్లికి బయలుదేరిందిబీఆర్ఎస్? నేతల ముందస్తు అరెస్టులు : మరోవైపు కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్‌వీ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. కేటీఆర్?తో కలిసి కన్నెపల్లి పంపుహౌస్ సందంముందస్తు అరెస్టులు చేశారు. కేటీఆర్?తో కలిసి ్శనకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కేటీఆర్ వచ్చే మార్గంలోని హైదరాబాద్ నుంచి మొదలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘనపూర్, హన్మ కొండ, పరకాల, భూపాలప ల్లిలో ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. కేటీఆర్ మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో కన్నెపల్లి పంప్‌హౌ స్‌కు చేరుకుని వృథాగా పోతున్న జలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రస్తుత పరిస్థితులపై స్పందించనున్నారు. అయితే కేటీఆర్?ను కన్నెపల్లి వద్దకు వెళ్లకుండా మధ్యలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. ప్రశ్నిస్తే అరెస్టులా? ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా?. లక్షల క్యూసెక్కుల గోదావరి నీళ్లు వృథాగా పోతుంటే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదు?. కేటీఆర్ కాళేశ్వరం పర్యటనను అడ్డుకునేందుకు జనగామలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు దారుణం!. నీటిని ఎత్తిపోయడం చేతకాదు. కానీ అక్రమ అరెస్టులు చేయడం మాత్రం చేస్తారు!. నిర్బంధాలతో నిజాలను దాచలేరు. రైతుల గొంతును అణచలేరు!

# కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నాననే మాటల్లో వాస్తవం లేదు



**యాదాద్రి, జులై 5 :** రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పనిచేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీకి దూరంగా ఉంట న్నాననే మాటల్లో వాస్తవం లేదని, ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటున్నానని స్పష్టం చేశారు. (ఆదివారం) చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ కొన్ని నిర్ణయాలను తప్పుపడుతున్నాను తప్ప పార్టీని కాదని తేల్చిచెప్పారు. తెలంగాణలో ఏ నాయకునికి రాహుల్ గాంధీ అంత సమయం ఇచ్చింది లేదని.. పార్టీలో ఆ స్థానం తనకుందని వివరించారు. రాహుల్ గాంధీతో పార్టీ నిర్ణయాలు, కుటుంబ విషయాలు చాలా చర్చించామని తెలిపారు. మానవత్వం ఉన్న గొప్ప రాహుల్ గాంధీ అని ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశంసించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు రోడ్డు ప్రమాదం.. ఆస్పత్రికి తరలింపు



**వరంగల్ జిల్లా, జులై 5 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రోడ్డు ప్రమాదానికి గురయ్యా రు. వరంగల్ పర్యటనకు వెళ్తుండగా భువనగిరి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆయన ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టడంతో ఈ ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్‌పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు వెళు ్తన్న సమయంలో భువనగిరి వద్ద శంభీపూర్ రాజు ప్రయాణిస్తున్న వాహనాన్ని మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు గాయాలయ్యాయి. ఈ ఘటన జరిగిన వెంటనే స్థానికులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు.అనంతరం శంభీపూర్ రాజును సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమా చారం. ప్రమాదంలో కారు స్వల్పంగా దెబ్బతిన్న ట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి గల కారణా లపై పోలీసులు విచారణ చేపట్టారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ లేదా ఇతర కారణాల వల్ల ఈ యాక్సిడెంట్ జరిగిందా అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనకు సంబంధి ంచిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిం చాల్సి ఉంది. ఈ ప్రమాదం విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ నేతలు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. సంబంధించిన పూర్తి వివరాలను వైద్యులు వెల్లడించే అవకాశం ఉంది.

# కారును ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నలుగురు మృతి

**నల్గొండ జిల్లా :**చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయరహదారిపై హైదరాబాద్ వెళ్తున్న కారును ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న 8 ఏళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతివేగంగా ఢీకొట్టడంతో : నల్గొండ జిల్లా చిట్యాల మండల ంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి 65 పై ఉన్న యూటర్న్ వద్ద తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్‌బీఐ ఉద్యోగి ప్రసాద్ భార్య, కుమార్తె (15), కుమా రుడు(10), ప్రసాద్ స్నేహితుడు శ్రీకర ప్రసాద్ (62) మృతులుగా గుర్తించారు. వీరు ఏపీలోని కాకినాడ జిల్లా వాసులుగా గుర్తించారు. చెన్నై నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును పెద్దకాపర్తి శివారులోని పెద్ద చెరువు కట్ట



సమీపంలోని యూ టర్న్ వద్ద కారును వెనుక నుంచి విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్సు, కారును వెనుక నుండి అతివేగంగా ఢీకొట్టడం మూలంగా కారు పల్టీలు కొట్టి నుజ్జునుజుగా మారింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది ఏళ్ల బాలుడి సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు : ఘటన జరిగిన వెంటనే సమాచా ం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారు నుజ్జునుజ్జు కావడంతో అందులో ఉన్న వ్యక్తులను బయటకు తీసేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడ్డారు. గ్యాస్ కట్టర్ మెషిన్ సహాయంతో కారు భాగాలను కట్ చేసి అందులోని వ్యక్తులను బయటకు తీశారు. అనంతరం వారిని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్?ను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించినట్లుగా ఎస్సై రవికుమార్ తెలిపారు. జాతీయ రహదారిపై ఈ ప్రమాద సంఘటన జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సంఘటన స్థలాన్ని నార్కెట్పల్లి సీఐ సురేష్ సందర్శించి పరిశీలించాడు. అతివేగమే ఈ సంఘటనకు గల ప్రధాన కారణమా? మరి ఏదైనా ఉందా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.కారు చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం చోటుచేసుకోగా బస్సు బలంగా ఢీకొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. మృతులు ఏపీలోని కాకినాడకు చెందిన వారుగా గుర్తించారు. ప్రస్తుతం ఈ కుటుంబం హైదరాబాద్‌లో ఉసమాచారం. ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలోని పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్:** తెలంగాణలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ సహా మరి కొన్ని జిల్లాల్లో రెండ్రోజుల పాటు అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదని స్పష్టం చేసింది. మరో రెండు రోజుల తర్వాత వర్షాల తీవ్రత మరింత తగ్గి, చాలా ప్రాంతాల్లో వర్షాలకు తాత్కాలిక విరామం లభించే అవకా శముందని ఐఎండీ అంచనా వేసింది. మరోవైపు ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ఆశించినంత అను కూలంగా ఉండకపో వచ్చని హెచ్చరించింది.జులై–ఆగస్టు నెలల్లో ఎల్‌నినో ప్రభావం క్రమంగా పెరగనున్న నేపథ్యంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమో దయ్యే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది. సెప్టెంబర్ నాటికి ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉండటంతో దక్షిణ భారత రాష్ట్రాల్లో



వర్షాల తీవ్రత తగ్గే అవకాశముందని పేర్కొంది. ఈ ప్రభావంతో తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, అల్పపీడనాలతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని స్పష్టం చేసింది. సీజన్ మొత్తం ఒకే విధమైన వర్షాలు కాకుండా మధ్య మధ్యలో భారీ వర్షాలు ఆ తర్వాత విరామం వంటి ఒడిదుడుకులు కొనసాగవచ్చని తెలిపింది.గతేడాది జూన్ నెలలో తెలంగాణలో సాధారణం కంటే సుమారు 25 శాతం తక్కువ వర్షపాతం నమోదైన విషయాన్ని గుర్తు చేసింది. ఈసారీ అదే తరహా పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశాలను కొట్టిపారేయలేమని పేర్కొంది. మరోవైపు వాతావరణ అంచనాలను మరింత కచ్చితంగా అందించేందుకు భారత వాతావరణ శాఖ కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ సాంకేతికతలను వినియోగిస్తున్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఈ సాంకేతికతల ద్వారా వాతావరణ అంచనాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేప ట్టినట్లు తెలిపింది. ఈ మేరకు రైతులు ఎప్పటికప్పుడు ఐఎండీ విడుదల చేసే వాతావరణ బులెటిన్లను పరిశీలించి, వ్యవసాయ అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించింది.

# కేసీఆర్ ప్రభుత్వం అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం


**హైదరాబాద్ :**బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృది, సంక్షేమ కార్యక్రమాల కోసం కేసీఆర్ పదేళ్లలో 4 లక్షల కోట్ల రూపా యలు మాత్రమే అప్పులు చేసిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలి పారు. కేసీఆర్ ప్రభుత్వం అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం : మాజీ మంత్రి తలసానిహైదరాబాద్ : బీఆర్ఎస్ హయాం లో చేపట్టిన అభివృది, సంక్షేమ కార్య క్రమాల కోసం కేసీఆర్ ( ) పదేళ్లలో 4 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు చేసిం దని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ) తెలిపారు. ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ



సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బీఆర్ఎస్ చేసిన అప్పులపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నర సం వత్సరాల్లో 4 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# చిరునామా మార్చిన 'సర్'.. పేరు ఒకరిది


**గంగాధర, జూలై 4:** కరీంనగర్ జిల్లా గం గాధర మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ తప్పులతడకగా మారిం ది. ఒక గ్రామ ఓటర్లకు సంబంధించిన గణనఫారాలు మరోగ్రామంలో కనిపించడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నది. ఫొటో ఒకరిది, పేరు మరొకరిది రావడంతో ఫారం ఎవరికి ఇవ్వాలో తెలియక బీఎల్‌వోలు తికమకపడుతున్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి, పూడూర్ గ్రామాలు, రాజన్నసిరిసిల్ల




జిల్లాలోని నీలోజిపల్లి, కొదురుపాక గ్రామాల్లోని ఓటర్లకు సంబంధించిన ఫారాలు గంగాధర జీపీకి రావడం విస్తు గొలుపుతున్నది.ఒక గణనఫారంలో గంగాధర గ్రామానికి చెందిన వ్యక్తి పేరు ఉండగా, అందులో మధురానగర్‌కు చెందిన వ్యక్తి ఫొటో ఉండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇతర గ్రామాలు, జిల్లాలకు చెం దిన వారి గణనఫారాలు తమ వద్దకు రావడం తో వారి వివరాలు తెలియక బీఎల్‌వోలు ఇ బ్బంది పడుతున్నారు. దీంతో ఫారాల పంపి ణీ నిలిచిపోయి కుప్పలుగా పేరుకుపోతున్నా యి. 'సర్'లో నమోదు చేసుకోకుంటే ఓటు కోల్పోయే ప్రమాదముందని ఓటర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి పేర్లను సవరించాలని కోరుతున్నారు.

# ఒకే ఫోన్ నంబర్‌పై ఏకంగా 700కు పైగా ఓటర్లు – విచారణకు ఆదేశాలు

**మణికొండ:** డివిజన్ ఎన్నికల జాబితాలో ఒకే మొబైల్ నంబర్‌పై 700కు పైగా ఓటర్లు నమో దైన అంశంపై కాంగ్రెస్ పార్టీ శనివారం నార్సి ంగి సర్కిల్ ఆఫీస్?లో డీసీ లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టీపీసీసీ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్స్ కో ఆర్డినేటర్ వాసిరెడ్డి నరేశ్? వివరాలను వెల్లడించారు. ఎన్నికల జాబితా పరి శీలనలో ఒకే మొబైల్ నంబర్‌కు ఏకంగా 700 కు పైగా ఓటర్లు అనుసంధానమైనట్లు తాము గుర్తించినట్లుగా వివరించారు.తమ ప్రాథమిక విచారణలో ఆ మొబైల్ నంబర్ ఓ పార్టీకి చెందిన జిల్లా స్థాయి నాయకుడికి చెందినదిగా గుర్తించామన్నారు. సంబంధిత ఓటర్ల వివరాలు, డబ్ల్యూపీకే నంబర్లతో పాటు పూర్తి సమాచారాన్ని అధికారులకు అందజేసినట్లుగా వెల్లడించారు. నార్సింగి సర్కిల్ డీసీ స్పందించి, సంబంధిత అధికారులతో ఈ అంశంపై విచారణ చేపట్టా లని ఆదేశించారని తెలిపారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలని



కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.బీఎల్‌వోలు సహకరించక గందరగోళం : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) హైదరాబాద్? నగరవాసులను తీవ్ర గందరగోళానికి గురి చేస్తోంది. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఓటరు జాబితాలోని లోపాలకు అద్దం పడుతోంది. పలు కాలనీలు, బస్తీల్లో దంపతుల్లో ఒకరికి మాత్రమే ఓటరు నమోదు పత్రం అందుతోంది. మరొకరిది గల్లంతైన పరిస్థితి ఏర్పడింది. 2002 నాటి ఓటరు ఐడీ కార్డు వివరాలను ఓటరు పత్రంలో నమోదు చేయాల్సి ఉండటంతో ఆ వివరాలను ఎలా పొందాలో తెలియక సతమతమవుతున్నారు. బీఎల్‌వోలు మాత్రం ఇంటింటికీ తిరగకుండా స్థానిక పోలింగ్ సెంటర్లలో కూర్చొని మమ అనిపి స్తున్నారు.బాధ్యతారాహిత్యంగా : బూత్ లెవల్ అధికారులు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారాల్లో 2002 నాటి ఓటరు కార్డు వివరాలను నింపాలి. ఆ సమయంలో ఓటరుగా నమోదవ్వనట్లయితే తల్లిదండ్రులు లేదా వారి తల్లిదండ్రుల ఓటరు కార్డు వివరాలను దరఖాస్తు పత్రంలో నమోదు చేయాలి. ఈ నిబంధన చాలా మంది ప్రజలకు సమస్యగా మారింది. 24 ఏళ్ల కిందటి ఓటర్ కార్డులు తమ వద్ద ఎలా ఉంటాయని జనం బీఎల్‌వోలను ప్రశ్నిస్తున్నారు. ఆ వివరాలు లేకుండా ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపినట ్లయితే నోటీసు వస్తుందంటూ బీఎల్‌వోలు చేతులెత్తేస్తున్నారు. వాస్తవానికి 2002 జాబితా లో వారి పేర్లు ఉన్నాయా, లేదా అని పరిశీలించి మ్యాపింగ్ చేయాల్సినటువంటి బాధ్యత వారిదే. ంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..